# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



బుధవారం 20 మార్చి ,2024,పేజీలు 07

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


## 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచర్యాల ప్రతినిధి,మార్చి19, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థుల కొరకు 51 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 294 మంది రెగ్యులర్ విద్యార్థినీ, విద్యార్థులకు గాను సెకండ్ లాంగ్వేజ్ (తెలుగు/ఉర్దూ/హిందీ) పరీక్షకు 9 వేల 273 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్మెంటల్





అధికారులు, సంరక్షకులు (కస్టోడియన్లు), ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని, పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికిమొబైల్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరుగదని తెలిపారు. జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య చెన్నూర్, జైపూర్, భీమారం లలోని 6 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ 2 కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందని, పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరుగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రం నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీభత్సం సృష్టించిన ఈదురు గాలులు వర్షం

**సిరికొండ, మార్చి 19 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని పలుచోట్ల మంగళవారం ఈదురు గాలులుతో కూడిన వర్షం భీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు





ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురియడంతో ఒక్క సారిగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మండలంలోని పలుచోట్ల వర్షం కురిసింది. ఈ వర్షం వల్ల అపార నష్టం సంభవించింది. అనేక గ్రామాలలో పూరి గుడిసెలు ,పెంకుటిల్లు అనేకం ధ్వంసం అయినట్లు, పెంకులు ,రేకులు గాలికి లేచి పడిపోవడం వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్ట చర్యలు..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షల



నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఫ్లయింగ్ స్క్వాడ్, మొబైల్స్ బృందాలతో పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు స్వేచ్ఛ వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా ఇన్విజిలేటర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేతతో పాటు పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్ నిషేధం ఉంటుందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స కిట్లతో పాటు ఓ.ఆర్. ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్ర్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### - ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**





పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జుమ్మెరత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రంలో మంచినీరు, అత్యసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, పరీక్షల నిర్వహణలో కాపీయింగ్ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని భద్రతా సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్, ప్రింటింగ్ దుకాణాలను మూసివేయాలని సూచించారు.

# రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుంది





**తలమడుగు,మార్చి19,సూర్య మేజర్ న్యూస్**

రైతులకు నష్ట పరిహారం అందాల కృషి చేస్తాం అని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి బి, పల్లి (కే), బరంపూర్ వివిధ గ్రామాలలో మంగళవారం ఈదురు గాలులు, వడగళ్ల వాన పడడంతో 1200 ఎకరాల మొక్క జొన్న, పొగ ఆకు, జొన్న పంటలు నీలమట్టం అవడంతో బుధవారం రోజు పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కలిసి సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం ఇప్పించలని విజ్ఞప్తి చేసిన తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి,ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, వ్యవసాయ అధికారులు జేడీ పుల్లయ్య, ఏఓ మహేందర్, ఏఈఓ శ్రావ్య, వారితో పాటు సోమన్న, రైతులు విఠల్,గంగన్న,లింగారెడ్డి,సంజీవ్, నర్సింహులు, వంశీ గ్రామస్థులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



**లక్ష్మణ చాంద,మార్చి 19,సూర్య మేజర్ న్యూస్,**

లక్ష్మణచాంద మండల కేంద్రంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్నాల రాజేశ్వర్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గంగాధర్ గౌడ్, కే పోతా రెడ్డి, కోశాధికారిగా చింతకింది శేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సమ్మెట రవి, సంయుక్త కార్యదర్శిగా బుర్క ముత్యం కార్యవర్గ సభ్యులుగా గుండం శ్రీనివాస్, సిర్ర లింగన్న, పల్లె శ్రీనివాసరెడ్డి, గొల్ల రమేష్, మేదరి భోజన్న ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కోమటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా జడ్డు ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా బీరుకుల నరసయ్య, చాకలి రాజేందర్ కోశాధికారిగా గడ్ చాంద మహిపాల్, మగ్గం సామిల్ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా భీమన్న ఉపాధ్యక్షుడిగా సంతోష్, వెంకట్రావు ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ కోశాధికారిగా ప్రేమ్ సింగ్ సంయుక్త కార్యదర్శిగా బొర్రన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈటల శ్రీనివాస్, అట్ల రవీందర్ రెడ్డి, అట్ల చిన్న రాంరెడ్డి, నారాయణ, వినేష్, నాగేష్, సురేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు సఖి కేంద్రంలో ఆశ్రయం





### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లైంగిక వేధింపులు, గృహహింస, ఈవ్ టీజింగ్ బాధిత బాలికలు, యువతులు, మహిళలకు సఖి కేంద్రంలో ఆశ్రయం కల్పించి అవసరమైన న్యాయ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత మహిళలకు సఖి కేంద్రంలో ఆశ్రయం కల్పించి అవసరమైన సేవలు అందించడం జరుగుతుందని, సఖి కేంద్రంలో న్యాయ, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో మహిళలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరం అయిన వారికి కౌన్సిలింగ్ అందించి మహిళలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**తలమడుగు,మార్చి19,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బరంపూరు గ్రామానికి చెందిన కాకేర్ల ఆశన్న (43) అని రైతు మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తలమడుగు పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం. బరంపూర్ గ్రామానికి చెందిన ఆశన్న తనకున్న రెండు ఎకరాల 19 గుంటల వ్యవసాయ చేనులో వ్యవసాయం చేసుకుంటున్నాడు. గత సంవత్సరం వేసిన ప్రతి పంట సరిగా రాక ఇద్దరు పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మంగళవారం ఉదయం చేనులో పంటకు నీరు పెట్టి వస్తానని చెప్పి ఉదయం7:30 గంటలకు ఇంటిలో నుంచి వెళ్లిన తన భర్త ఆశన్న పురుగులమందు తాగి చేను గట్టున ఉండడం గమనించిన గ్రామస్తుడు రామగిరి విట్టల్ తన భర్త ఆశన్న పురుగుల మందు తాగి చేను గట్టున పడి ఉన్నాడని తెలుపడంతో వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నట్లు సుచరిత తెలిపినట్టు పోలీసులు పేర్కొన్నారు ఆశన్న భార్య సుచరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి ఒక కూతురు కుమారుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీ ఎన్నిక



**తలమడుగు,మార్చి19,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో గల పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నీ బుధవారం ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా నక్క లక్ష్మి నీ ఎన్ను కోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు కమిటీ సభ్యులకు సాల్వులతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ పుంద్రు పోతారెడ్డి ,రెడ్డి సంఘం అద్యక్షులు నిమ్మల సుదర్శన్‌రెడ్డి ,మాజీ ఎంపీటీసీ భాదుర్ నర్సింలు, బిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అద్యక్షులు నిట్టేడి గంగాదర్ ,జువ్వాక నర్సింలు,నక్కా దనంజయ్,బైండ్ల రమాకాంత్,కొప్పుల గంగన్న, నక్క గంగన్న, నక్క రాజు,చిట్యాల మహేందర్, తధితరులు పాల్గొన్నారు.

## జీతల్లేవ్ - కుటుంబ పోషణ ఎలా

### - కడెంలో ఇరిగేషన్ ఉద్యోగుల నిరసన

**కడెం,మార్చి 19, సూర్య మేజర్ న్యూస్ :**

ఇరిగేషన్ శాఖలో పని చేస్తున్న వీఆర్ఏలకు దాదాపు 8 నెలలుగా జీతాలు రావడంలేదని సంబంధిత ప్రస్తుత ఇరిగేషన్ ఉద్యోగులు మంగళవారం కడెం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆగస్టు నెల నుండి తమకు జీతాలు రాక కుటుంబాలను పోషించడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏల నుండి వేరే శాఖలలో పనిచేస్తున్న వారికి నెల నెలా జీతాలు వస్తున్నాయన్నారు. వెంటనే తమకు జీతాలను వేయాలని కోరుతూ స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో సంబంధిత ఇరిగేషన్ ఉన్నతాధికారులకు విన్నవించారు. జీతాలు రాకపోవడంతో తాము ఆర్థికంగా అప్పుల పాలవుతున్నామని, కుటుంబ పోషణ చాలా కష్టంగా వుందని, అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జీతాలు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.



## బాల్య వివాహాల నిర్మూలన పై
# అధికారులు అంకితభావంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనపై అధికారులు అంకిత భావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్






వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల బాల రక్షాభవన్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కొరకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బాలల సంరక్షణ కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఏర్పాటు చేయడం జరిగిందని, ఫిర్యాదులు, సమాచారం అందించేందుకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామ, మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. బాలల హక్కుల చట్టం ప్రకారం బాల కార్మికులను పనిలో ఉంచినట్లయితే సంబంధిత సంస్థల యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బాలరక్ష భవన్ ద్వారా నిర్వహించే విధులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డి.సి.పి.ఓ. మహేష్, బాల రక్ష భవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి వ్యవసాయ సాగుపై
# అవగాహన కార్యక్రమం

**కడెం,మార్చి 19, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానంతో వ్యవసాయం సాగు చేయించడమే లక్ష్యంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లు ఏర్పాటు చేస్తుందని కడెం వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ అన్నారు. మంగళవారం రోజున కడెం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయం సాగులో మెలకువలు,పంటలకు వచ్చు రోగాలు, ప్రెస్టిసైడ్ మందుల వాడకం పట్ల రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా వివరించారు. ప్రస్తుత వ్యవసాయ సాగులో వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాలు సూచనలు తప్పక పాటించాలని ఏఈఓ సురేష్ కోరారు. రైతులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారులు, సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.




# జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉంటూ, సజావుగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలి

**-చెక్ పోస్ట్‌ల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ మద్యం, పరిమితికి మించిన డబ్బులు అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి - పెండింగ్ కేసులపై నాన్ వెలబుల్ వారెంట్ల పైన నెల వారి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు మంగళవారం జిల్లా పోలీస్ అధికారులతో నెల వారీ నేర సమీక్షా సమావేశంను ఎస్పీ కే.సురేష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరు కృత నిశ్చయంతో,24 గంటలు అప్రమత్తతతో విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు,మద్యం ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించకుండా చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. స్వేచ్ఛ నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడంలో భాగంగా పోలీస్ స్టేషన్స్ వారిగా కఠినత్వాన్ని అంచనా వేయడం జరిగిందని దానికి అనుగుణంగా ప్రజలలో మనోధైర్యాన్ని నింపేలా ప్రతిరోజు పెట్రోలింగ్ ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించాలని తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు.గ్రేవ్ ,నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి.జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్ లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేయడం జరిగింది.సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు . జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలని మట్కా, గంజాయి,పేకాట లాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో మట్కా, బెల్ట్ షాప్ నిర్వహించే వారిని రౌడీ షీటర్స్ ను బైండోవర్ చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేయాలని సూచించారు.అనంతరం జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా కోర్టులలో ఉన్న కేసులను రాజీమార్గం దిశగా కృషి చేసి, బాధితులకు సత్వర న్యాయం అందించిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలను అందించారు.ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.చిట్టిబాబు ,ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్,కాగజ్ నగర్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్య.రెబ్బన ఎస్సై చంద్రశేఖర్,ఆసిఫాబాద్ టౌన్ ఎస్సై మహేందర్,బాపూరావు హెడ్ కానిస్టేబుల్ ఆసిఫాబాద్ పి.ఎస్ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ కాగజ్ నగర్ టౌన్ పి.ఎస్,ఉమేష్ కానిస్టేబుల్ రెబ్బెన పి.ఎస్ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డి.ఎస్.పి సదయ్య, కాగజ్ నగర్ డి.ఎస్.పి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రమేశ్, జిల్లా సి.ఐ.లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ.లు,డి.పి.ఓ ఎ.ఓ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, ఐటీ కోర్, డి.సి.ఆర్.బి సిబ్బంది పాల్గొన్నారు.







సూర్య
www.suryaa.com
బుధవారం 20 మార్చి ,2024

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1950తో పాటు మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫోన్ నం. 08733-279033లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెంటర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించే విధంగా చర్యలు

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరిగే ఎన్నికలలో మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ లో ఓటింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ రోజు పూర్తిస్థాయిలో ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటు వేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 18న లోక్‌సభ ఎన్నికల సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ లోగా నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్ లతో పాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సోనాపూర్ గ్రామంలోని ఆదర్శ అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్రం పరిధిలోని పిల్లల సంరక్షణ బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని వైకుంఠధామం (స్మశాన వాటిక), వర్షపు నీటి నిల్వ యూనిట్లను పరిశీలించారు. వైకుంఠధామం లో నీరు, విద్యుత్ ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రజలు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవికాలం అయినందున వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జల శాతాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం వాంకిడి మండలంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలలో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, వాహనాల తనిఖీ సమయంలో ప్రతి అంశాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సరైన ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలకు మించి తరలించినట్లయితే అట్టి నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ శాఖ అధికారులకు అప్పగించాలని, 10 లక్షల రూపాయలకు మించి తరలించినట్లయితే ఆదాయ పన్ను శాఖ అధికారులకు సమాచారం అందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, అంగన్ వాడి కేంద్రాల నిర్వాహకులు, గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను

# తనిఖీ చేసిన ఆర్ఎల్సి శ్రీధర్ గౌడ్



**భైంసా,మార్చ్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలను మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ఎల్సి శ్రీధర్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాల పట్ల, పాఠశాల నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదువుతూ నిర్భయంగా పరీక్షలు రాస్తూ మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటుగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎ.జబ్బర్, వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, యాస్మిన్, తబస్సుమ్, రజాబ్,పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,తదితరులు పాల్గొన్నారు.

### మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తులను పరిశీలించిన చైర్మన్

**నిర్మల్ మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకేజీ ఏర్పడడంతో మంగళవారం నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పైప్ లైన్ కు పటిష్టంగా మరమ్మత్తులు చేయాలని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని మున్సిపల్ సబ్బందికి, అధికారులకు సూచించారు.

# ఆస్తి పన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ

**శ్రీరాంపూర్, మార్చ్ 19, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 15, 20 లలో మంగళవారం రోజున, ననస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ ఇంటి పన్నుల వసూళ్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ మాట్లాడుతూ నస్పూర్ పట్టణ ప్రజలు ( ఓ టి ఎస్ ) 53 జీవో ఆర్ టి నెంబర్ 101, తేదీ 27.02.2024 ప్రకారముగా ఆర్థిక సంవత్సరం,



2022-23 వరకు అస్తి పన్ను బకాయిలపై 90% శాతం వడ్డీ మాఫీ, ఈ ఆర్థిక సంవత్సరం 2023-24 గల దానికి కేవలం వడ్డీ 10% తో బకాయిలు చెల్లించగలరని. ఇట్టి స్కీమ్ చివరి తేది 31 మార్చ్ వరకు మాత్రమే ఉంటుందని, నస్పూర్ పట్టణ ప్రజలు ఇట్టి సదా అవకాశాన్ని వినియోగించుకోని ఇంటి పన్ను సకాలములో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని చెప్పడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో రెవెన్యూ అధికారి కె సతీష్, బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.



## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,మార్చి19, సూర్య మేజర్ న్యూస్ :**
2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ద్వారా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతిలో ప్రవేశానికి అర్హత గల విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి గంగారాంతో కలిసి డ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్యాభ్యాసానికి 1వ తరగతిలో ప్రవేశాలకు జిల్లా నుండి 5 మంది విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన వారిలో గోండ్ / నాయక్పోడ్కు చెందిన ఇద్దరు, లంబాడా, కొలాం, ఇతర ఉప గిరిజనులలో ఒకరి చొప్పున ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**వాంకిడి, మార్చి 19,సూర్య మేజర్ న్యూస్**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా పాలనాధికారి వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్పోస్టును జిల్లా అతనపు పాలనాధికారి దీపక్ తివారీతో కలిసి సందర్శించారు. ఎన్నికల కోడ్ అమలులలో ఉన్నందున ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్తే ఆ డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డ్యూటీ అధికారులను ఆదేశించారు. అనంతరం వాహనాల ఎంట్రీ వివరాల రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ రోహిత్. ఎంపిడివో వి.వి వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**వాంకిడి, మార్చి 19,సూర్య మేజర్ న్యూస్,**
మద్యానికి బానిసైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మండలంలోని ఖమాన గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖమాన గ్రామానికి చెందిన టిప్లే శంకర్ గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలోనే కడుపులో నొప్పి వచ్చినప్పుడల్లా మద్యం తాగుతూ ఉండే వాడు. ప్రతీ రోజు మద్యం త్రాగడం వల్ల మత్తుకు బానిసయ్యాడు. దీంతో భార్య టిప్లే సునీత, కుమారులు టిప్లె సాయి. శ్రీనివాస్లు మద్యం తాగడం వల్ల కడుపు నొప్పి తగ్గదని దవాఖానాకు వెళ్లాలని ఎంత సముదాయించిన పట్టించుకునే వాడు కాదు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య, పిల్లలు మద్యం తాగడం మానేయాలని మందలించారు. దీంతో 7 గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయిన శంకర్ తిరిగి ఇంటికి వెళ్లలేదు. రాత్రి గ్రామంలో, బంధువుల ఇల్లల్లో వెతికిన జాడ లభించలేదు. ఉదయాన్నే చిన్న కొడుకు శ్రీనివాస్ వారి చేనుకు వెళ్లి చూడగా పంట చేనులోనే పడిపోయి కనిపించాడు. పక్కనే పురుగుల మందు డబ్బ ఉండటంతో ఆత్మహత్య చేసుకుని ఉంటాడని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించారు. మృతుడి పెద్ద కొడుకు సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన వాంకిడి పోలీసులు

### ..కిలో గంజాయి స్వాధీనం



**వాంకిడి, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్,**
మహారాష్ట్ర నుంచి ఆర్టీసీ బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని సోమవారం రాత్రి వాంకిడి పోలీసులు అరెస్టు చేసినట్టు సీఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఉదయం వాంకిడి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాంకిడి ఎస్ఐ సాగర్తో కలిసి వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన కోట మహేశ్ మహారాష్ట్ర చంద్రపూర్ కు చెందిన దిలీప్ యాదవ్ వద్దనుండి రూ.10 వేలు చెల్లించి కిలో గంజాయి కొనుగోలు చేశాడు. వాంకిడి బస్ స్టాప్ వద్ద రాత్రి బ్యాగ్ పట్టుకొని అనుమానా స్పదంగా కనిపించటంతో కోట మహేష్ ను వాంకిడి పోలీసులు తనిఖీ చేయగా, మహేష్ వద్ద నుండి కిలో గంజాయి లభించిందని, అతని అరెస్టు చేసి, కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మహేష్, దిలీప్ యాదవ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. వాంకిడి మండల ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటితో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఆయనతో పాటు వాంకిడి ఎస్సై సాగర్ ఉన్నారు.

## మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తులను పరిశీలించిన చైర్మన్



**నిర్మల్ మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకేజీ ఏర్పడడంతో మంగళవారం నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పైప్ లైన్ కు పటిష్టంగా మరమ్మత్తులు చేయాలని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు సూచించారు.

## ఎన్నికల కోడ్ అమలుకు పకడ్బందీగా చర్యలు



**శ్రీరాంపూర్, మార్చ్ 19, సూర్య మేజర్ న్యూస్:**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల కు సంబంధించి ఎన్నికల కోడ్ వచ్చినందున, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ ) అమలులోకి రావడంతో మంగళవారం నస్పూర్ మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్,నస్పూర్ తహశీల్దార్ శ్రీనివాస్,నస్పూర్ పట్టణ ఎస్సై రవి కుమార్తో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్పూర్ పట్టణములో మోడల్ కోడ్ ఉల్లంగించకుండా పట్టణములో ఎలాంటి రాజకీయ ఫ్లెక్స్ బ్యానర్స్, అలాగే రశీదు లేకుండా రూ 50 వేల కు మించి తీసుకెళ్లాకూడదని, అంతేకాకుండా నస్పూర్ పట్టణ ఓటర్ల కు అవగాహా సదస్సు పై పలు ఏర్పాట్లు కొరకై చర్చించడం జరిగినది అని అన్నారు.

## మున్సిపల్ కమిషనర్, సిబ్బంది,కౌన్సిలర్లపై పేపర్ మిల్లు యాజమాన్యం పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి

### : సిర్పూర్ శాసన సభ్యులు డా పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్,మార్చి19,సూర్య మేజర్ న్యూస్**
సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ,కౌన్సిలర్లపై సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం అక్రమ కేసుల బనాయింపును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒక ప్రభుత్వ శాఖ ఇంకో ప్రభుత్వ శాఖపై అక్రమంగా కేసులు బనాయించడం విచిత్రంగా ఉన్నదని, వెంటనే ఈ కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎస్పీయం యాజమాన్యం అధికారులు , పట్టణ ప్రజలతో శత్రుత్వాన్ని పెంచుకునే విధంగా ప్రవర్తించడం అన్యాయమని, వెంటనే తన నిరంకుశ వైఖరిని విడనాడాలని తెలిపారు.



# ఎంపీడీవోకు సన్మానం

**ముధోల్, మార్చ్ 19,సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన ముధోల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవలే బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో బుక్యా రాములు నాయక్ ను చింతకుంట తాండ మాజీ సర్పంచ్ నరేందర్ రాథోడ్ సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో విట్టొలి తాండ మాజీ సర్పంచ్ విజేష్,ప్రతిక్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.



# పౌర సరఫరాల శాఖలో ఇంటి దొంగలను నియంత్రించండి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**మందమర్రి టౌన్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్.**

దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి ఆకలి తప్పులు తీర్చేందుకు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ పౌర సరఫరాల శాఖలో అక్రమాలకు పాల్పడుతున్న ఇంటి దొంగలు శాఖ డిఎం గోపాల్, సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ లపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన రక్షణ సమితి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు పంపిణీ చేయవలసిన పిడిఎస్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయకుండా మంచిర్యాల జిల్లాలో పౌరసరఫరా శాఖలో విధులు నిర్వహిస్తున్న డిఎం గోపాల్, సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ లు గత ఏడు సంవత్సరాలుగా ఇదే శాఖలో విధులు నిర్వహిస్తూ, అనేక అక్రమాలకు పాల్పడుతున్నా వీరిపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలోని పాఠశాలలకు, హాస్టల్ విద్యార్థులకు పంపవలసిన మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన ఎండిఎం సన్నరకం బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయగా అట్టి బియ్యాన్ని రేషన్ షాపులకు సరఫరా చేయకుండా అక్రమంగా నిల్వ ఉంచారని ఆరోపించారు. కరోన నేపథ్యంలో ఆబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డుదారులకు అందజేయాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వారు రేషన్ షాపులో గానీ, తెల్ల రేషన్ కార్డుదారులకు కానీ ఇవ్వకుండా, బియ్యాన్ని నిల్వ ఉంచి, రైస్ మిల్లర్లకు బ్లాక్ మార్కెట్లో అధిక ధరకు అమ్ముకొని, ప్రభుత్వ, ప్రజల ధనాన్ని అక్రమంగా దోచుకునీ కోట్ల రూపాయలు గడించారని అన్నారు. 2226.57 క్వింటాళ్ల అక్రమ బియ్యాన్ని నిల్వ చేశారనే కారణంతో అప్పటి జిల్లా కలెక్టర్ వీరి ఇరువురిని సస్పెండ్ చేయగా, ఆ సమయంలో వారు ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకుల పైరవీలతో నిజామాబాద్ జిల్లాలో పోస్టింగ్ తెచ్చుకున్నారని, అనంతరం వీరిని సస్పెండ్ చేసిన కలెక్టర్ బదిలీ అయిన అనంతరం వీరు మరలా పైరవీతో మంచిర్యాల జిల్లాకు పోస్టింగ్ ఉత్తర్వులు తెచ్చుకున్నారనీ, జిల్లాకు వచ్చిన అనంతరం వారు గోదాం ఇంచార్జ్ లను బెదిరించి, అప్పటి సమయంలో నిల్వ ఉంచిన 2226.57క్వింటాళ్ల బియ్యాన్ని రైస్ మిల్లర్లకు అక్రమంగా బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని, సుమారు 10 కోట్ల రూపాయల అక్రమ సంపాదన ఆర్జించారని తెలిపారు. పిడిఎస్ బియ్యం సరఫరా చేయడానికి రైస్ మిల్లర్లకు కొత్త గోనె సంచులు అందించాల్సి ఉండగా వారికి పాత గోనె సంచులు ఇచ్చి, సుమారు మూడు కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని తెలిపారు. వాహనాల అనుమతి పత్రం ఇవ్వడానికి ఒక్కో రైస్ మిల్ దగ్గర 5వేల రూపాయల చొప్పున నెలకు రెండు కోట్ల రూపాయలు సంపాదించారని, ప్రజా పంపిణీ కి పిడిఎస్ బియ్యం నూకల బియ్యాన్ని పంపించి, సన్న రకం పిడిఎస్ బియ్యాన్ని ఒప్పంద మిల్లులకు అక్రమంగా తరలించారని ఆరోపించారు. అదేవిధంగా స్టేజ్ 1 కాంట్రాక్టర్లకు చెందిన బిల్లులు సైతం ఇవ్వకుండా, లంచాలు తీసుకుంటున్నారని, పౌరసరఫరాల శాఖలో ఇంత అక్రమాలకు పాడుతున్న డిఎం గోపాల్, సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ పై ఏసీబీ,విజిలెన్స్ ల ద్వారా సమగ్ర విచారణ జరిపి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్థానికులకు తీరని అన్యాయం చేస్తున్న పేపర్ మిల్లు యాజమాన్యం

### ... న్యాయమైన డిమాండ్ల సాధన కై ఆందోళనలను తీవ్రతరం చేస్తాం ... త్వరలోనే బయట ప్రాంత లారీలను అడ్డుకుంటాం .... లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు కిషోర్ బాబు



**కాగజ్ నగర్, 19 మార్చి, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో అటు కార్మికులకు,ఇటు స్థానికులకు, తీరని అన్యాయం చేస్తుందని స్థానిక లారీ యజమానులకు ఉపాధి కల్పించకుండా బయట ప్రాంత లారీలకు, ఇతర వాహనాల యజమానులకు ఉపాధి కల్పిస్తుందని,కాగజ్నగర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్న కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి నిజాంలు ఆరోపించారు. మంగళవారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 14 రోజుల నుండి లారీ యజమానులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని, సమ్మె కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం సమస్యను పరిష్కరించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 30% అద్దె పెంచాలని, స్థానిక లారీల యజమానులకు మాత్రమే ఉపాధి కల్పించాలని, గిట్టుబాటు ధర కల్పించాలని,దేశంలోని అన్ని స్టేషన్లకు పేపర్ లోడ్లు ఇవ్వాలని కోరుతూ తాము గతంలో పలుమార్లు యాజమాన్యం ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించామని అయినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని అసహనం వ్యక్తం చేశారు. పేపర్ మిల్లు యాజమాన్యం మానవ హక్కులను సైతం ఉల్లంఘిస్తోందని మిల్లు లోపల కనీసం క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించలేదని, కఠినమైన నిబంధనలను అమలు చేస్తూ ఇటు లారీ యజమానులు చోదకులకు అటు సామాన్య ప్రజలకు నానా అవస్థలు గురిచేస్తోందని వారు ఆరోపించారు. కనీస అద్దెలు చెల్లించాలని న్యాయమైన డిమాండ్ తో తాము సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. స్థానికుల పట్ల యాజమాన్యం చిన్నచూపు చూస్తుందని ఇక్కడ లారీ యజమానులకు కిరాయిలు ఇవ్వకుండా బయట ప్రాంతాల లారీ యజమానులను పిలిపించి వారికి ఉపాధి కల్పించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ అంశంలో గతంలో పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారుల సమక్షంలో చర్చలు జరగగా యాజమాన్యం మెట్టు కిందికి దిగి రాలేదని, దీంతో మంగళవారం సాయంత్రం సైతం జిల్లా కేంద్రంలోని జిల్లా అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని వెల్లడించారు. మరో రెండు మూడు రోజుల్లో యాజమాన్యం స్థానిక లారీ యజమానుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, ముడి సరుకుల లోడ్లతో ఇక్కడ మిల్లు కు వచ్చే బయట ప్రాంతాల లారీలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నదా అధికారులు పేపర్ మిల్లు యాజమాన్యంతో చర్చించి సమస్యకు పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ పదాధికారులు అహ్మద్ పాషా, ఉస్మాన్ ఖాన్, రాజేందర్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఆసుపత్రి పనులను ప్రారంభించండిజిల్లా కలెక్టర్ కు మాజీ ఎంపిటిసి వినతి

**ముధోల్,మార్చ్ 19,సూర్య మేజర్ న్యూస్:**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో భైంసా- బాసర జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులు నిలిచిపోయాయని వాటిని తిరిగి ప్రారంభించాలని ముధోల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయని పనులు తిరిగి ప్రారంభించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వేడుకున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన సామాజిక ఆసుపత్రిలో వసతులు లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ప్రజల అవసరాల దృష్ట్యా అన్ని రకాల సౌకర్యాలతో నూతన ఆసుపత్రి నిర్మాణా పనులు ప్రారంభించారు. అయితే పనులు పిల్లర్ల దశలోనే ఆగిపోయింది అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే వైద్యం కొరకు ఆధారపడతారన్నారు. సాధ్యమైనంత త్వరలో నిలిచిన పనులను తిరిగి ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# సింగరేణి కార్మికునికి చాతి నొప్పి రావటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలింపు



**రామకృష్ణాపూర్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా కాసిపేట1 గని మొదటి షిఫ్ట్ నందు విదులు నిర్వహిస్తున్నా జి.వెంకటేశ్వర్లు జనరల్ మజ్దూర్ అనే సింగరేణి కార్మికునికి చాతి నొప్పి రావటం తో ఏరియా ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది, ఏరియా హాస్పిటల్ ఫిట్ కార్యదర్శి బట్టు నాగేందర్ ద్వారా విషయం తెలుసుకున్న రామకృష్ణాపూర్ బ్రాంచి సెక్రటరీ ఆంజనేయులు వెల్లి కార్మికుడిని పలకరించి వైద్యులు లను కలిసి మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రి కి తరలించడం జరిగింది.

# జిల్లా ఎక్సైజ్ అధికారిని సన్మానించిన ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**సోన్, మార్చి 19 సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నూతన బాధ్యతలు తీసుకున్న ఎం ఏ రజాక్ ని ట్రస్మ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క, శాలువాలతో సన్మానించారు. గీత కార్మికుల గౌడ కులస్తుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరగా ఎక్సైజ్ సూపరిండెంట్ రజాక్ స్పందించి గీత కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర నాయకులు కొండ బాలగౌడ్, జిల్లా నాయకులు నాగుల గణేష్ గౌడ్, కొండా రాజేశ్వర్ గౌడ్, గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## విచారణ నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు తగదు

### -కోల్ మైన్స్ అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్



**మందమర్రి టౌన్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్.**

నిర్ధారణ కాకుండా విచారణ జరుగుతుండగా అధికారుల సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలనీ కోరుతూ కోల్ మైన్స్ అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఏరియా జిఎంకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్ రమేష్ మాట్లాడుతూ గత శనివారం ఏరియా స్టోర్ లో జరిగిన ప్రమాదంలో జనరల్ మజ్దూర్ కార్మికుడు కర్రె రాజు మృతి చెందిన సంఘటనపై విచారణ జరుగుతుండగానే సింగరేణి యాజమాన్యం ఏరియాలో ఇద్దరు అధికారులపై చార్జ్ షీట్, సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం తగదని, వెంటనే ఆ ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియా జిఎంలతో సింగరేణి సిఎండి బలరాంకు వినతిపత్రం పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఐఈడి డిజిఎం రాజన్న, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, సిఎంఓఏఐ అధికారులు, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.కె ఫౌండేషన్ హైదరాబాద్ డాక్టర్స్ చే శిక్షణ తరగతులు

**రామకృష్ణాపూర్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి సింగరేణి ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్‌లో బిఎల్ఎస్( బేసిక్ లైఫ్ సపోర్ట్),ఎ సి ఎల్ ఎస్ (అక్యూట్ కొరినరీ సింగ్రోమ్ అరెస్ట్ రీథంస్ మరియు అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్ట్ ) అనే అంశంపై (ఈ. ఎం.ఆర్.ఐ) జి.వి.కె ఫౌండేషన్ హైదరాబాద్ డాక్టర్స్ చే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు మార్చ్ 19 నుండి మార్చి 22 వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నాలుగు రోజులపాటు బెల్లంపల్లి రీజియన్ (శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, ఎస్.టి.పి.పి),డాక్టర్స్, స్టాఫ్ నర్స్,వార్డ్ బాయ్స్‌కు అందించడం జరుగుతుంది అని మంగళవారం ఒక ప్రకటనలో ఏరియా హాస్పిటల్ అడిషనల్ సీ.ఎం.ఓడాక్టర్ ఉష తెలియజేశారు. ఈ శిక్షణ అత్యవసర సమయాలలో రోగికి అందించవలసిన వైద్యం గురించి అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జయవాని, ఏఐటియుసి నాయకులు అక్బర్ అలీ, ఆంజనేయులు, పిట్ సెక్రటరీ నాగేంద్ర బట్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ జావేద్,ఈ.ఎం.ఆర్, జి.వి.కె, డాక్టర్ రవి ఈ.ఎం.ఆర్ జి.వి.కె, సంక్షేమ అధికారి జీదుల శ్రీనివాస్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.





## వాహనాల తనిఖీలో పట్టుబడ్డ నగదు



**కాసిపేట,మార్చి19,సూర్యమేజర్ న్యూస్**

ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మందమరి సర్కిల్ లోని కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చొప్పరపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శశిధర్ రెడ్డి , కాసిపేట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది తనిఖీలు నిర్వహించగా ఇప్పనపెల్లి శ్రీధర్, తం. తులసి రామ్ వ.39 సం. కు. పద్మశాలి, వృత్తి: ట్రాక్ మెన్ నీ. అమ్మ గార్డెన్స్ మంచిర్యాల్ అను వ్యక్తి వద్ద నుండి ఇటువంటి ఆధారాలు లేకుండా వద్ద రూ.1,50,000 ఉన్నందున డబ్బులను మరియు చౌదరి సోమయ్య తం. బాపు, వ.36 సం. కులం.బారే, వృతి: లెక్చలర్, నీ. ఆసిఫాబాద్ అను వ్యక్తి వద్ద 1,20,000 రూపాయలును ఉన్నందున డబ్బులను ఎస్.ఎస్టి సిబ్బందితో కలిసి సీజ్ చేయడమైనది. ఎస్సై ప్రవీణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మందమరి సీఐ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ

**నిర్మల్ మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు పటిష్టంగా విధులు నిర్వహించేందుకు వారం రోజుల పాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణను మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లో ప్రారంభించారు. మావోయిస్టు కదలికలపై నిఘా వేయడానికి ప్రత్యేకంగా ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని ఆమె తెలిపారు. శిక్షణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.

## బంగల్ పేట్ లో ఉచిత వైద్య శిబిరం

**నిర్మల్ మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్‌లోని డబుల్ బెడ్ రూమ్ల వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ కాలనీవాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసయ్య, గంగాధర్, రమణ,స్వామి, శ్రీహరి, శ్రీనివాస్, శ్రీకాంత్ లు ఉన్నారు.

## డీకొండ జతిన్ బాలాజీ గౌడ్‌ను అభినందించిన రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి పి.రఘునాథ్ రెడ్డి

**రామకృష్ణాపూర్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్**

భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డీకొండ జతిన్ బాలాజీ గౌడ్ అభినందించిన రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి.ఈ సందర్భంగా జతిన్ బాలాజీ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో గురుకుల వసతి గృహాలలో మావులిక సదుపాయాలపై దృష్టి సాధించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిధంగా కార్పొరేట్



విద్యాసంస్థలలో అధిక ఫీజులపైట్క నియంత్రణకు పోరాటం చేస్తామని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆదర్శ వర్ధన్ రాజు నాయకత్వంలో ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి వెన్నంటే ఉండి గెలుపుకు కృషి చేస్తానని. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను విద్యార్థి యువకులలో తీసుకెళ్లి చైతన్యాన్ని కలిగిస్తామని తెలియజేశారు.ఈ సందర్భగా నన్ను అభినందించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి కు కృతజ్ఞతలు తెలిపిన పాక్ పట్ల గ్రామస్తులు

**సోన్, మార్చి 19 సూర్య మేజర్ న్యూస్:**

ప్రాక్టికల్స్ మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. సోన్ మండలం పాక్ పట్ల గ్రామం రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ. 10లక్షలు, మాదిగ సంఘం భవనానికి 5 లక్షలు, ఒడ్డెర సంఘం భవనానికి 5 లక్షలు, కుమ్మరి సంఘం భవనానికి 5 లక్షల



రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు క్యాంపు కార్యలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు శ్రీహరి రావుని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి విజయమే లక్ష్యంగా పని చేద్దాం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చెర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్ .మార్చి 19 సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలో జిల్లా నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని ప్రకటించిన విజయమే లక్ష్యంగా కలసికట్టుగా పని చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ బాణావత్ గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతు కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందానీ



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే ఎన్నికల సందర్బంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు.ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాశామొల్ల అశోక్ ,మైనారిటీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ పాషా ,షేక్ శమి తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను కలిసిన మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**సోన్, మార్చి 19 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ బోప్పారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను మంగళవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కలిసి క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. బొప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎంపీటీసీ పాపాయి గారి రామారెడ్డి అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. వారి అనారోగ్యానికి గల కారణాలను మాజీ మంత్రి అల్లో ల ఇంద్రకరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం తోట రామరెడ్డి భార్య తోట సాయవ్వ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆమెను వారి కుటుంబ సభ్యులను అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు రామ్ కిషన్ రెడ్డి, జెడ్పిటిసి జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ మొయినుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

